www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -224 ఆదివారం 27 అక్టోబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

## దీపావళి కానుకగా
# ఇందిరమ్మ ఇల్లు

తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు
నాలుగు గంటలపాటు సాగిన కేబినెట్ భేటీ
ఏటూరునాగారంను రెవెన్యూ డివిజన్‌గా మారుస్తూ కేబినెట్ తీర్మానం
సమ్మక్క సారలమ్మ గిరిజన వర్సిటీకి 211 ఎకరాలను అప్పగిస్తూ తీర్మానం

హైదరాబాద్,అక్టోబర్ 26 ప్రజావినికిడి : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7 నాటికి ఏడాది పూర్తయిన సందర్భంగా పెద్ద ఎత్తున వేడుకలు నిర్ణయించాలని కేబినెట్ నిర్ణయించింది. అలాగే ములుగులోని సమ్మక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుకు కేబినెట్ తీర్మానించింది. ఈ యూనివర్సిటీకి ఎకరా రూ.250 చొప్పున 211 భూమిని మంత్రివర్గం కేటాయిస్తూ మంత్రివర్గం సమావేశం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర సచివాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం జరిగింది. దాదాపు 4 గం టల పాటు సుదీర్ఘంగా జరిగిన కేబినెట్ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. మంత్రివర్గ సమావేశం అనంతరం సచివాలయంలో నిర్వహించిన మీడి యా సమావేశంలో

మిగతా 2లో.





## కొడంగల్ నుంచే
# రేవంత్ పతనం

2లో.

కాంగ్రెస్ నేతలు పలువురు బిఆర్ఎస్‌లో చేరిక
తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ నేత కెటిఆర్

# స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో ముందడుగు

'మెఘా'కు యూనివర్సిటీ నిర్మాణ బాధ్యతలు
రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూ
ప్రపంచస్థాయి ప్రమాణాలతో క్యాంపస్..
వొచ్చే నెలలోనే నిర్మాణ పనుల ప్రారంభం



హైదరాబాద్,అక్టోబర్ 26 ప్రజావినికిడి :
యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియలో మరో ముందడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ముందుకొచ్చింది. మొత్తం యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి మెఘా కంపెనీ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ.200 కోట్లు కేటాయించింది.వీటితో యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను స్వీకరించింది. ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులు ఉండేలా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం చేపట్టనుంది. ఇదే విషయమై శనివారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి తో మెఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి నేతృత్వంలో ఆ కంపెనీ ప్రతినిధుల బృందం సంప్రదింపులు జరిపింది

## మూసీ నిర్వాసితులకు
# అద్భుత టవర్స్

: భట్టివిక్రమార్క
మూసీ నిర్వాసితులకు మంచి జీవితం ఇవ్వాలనుకుంటున్నామని వెల్లడి



హైదరాబాద్,అక్టోబర్ 26 ప్రజావినికిడి ::హైదరాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి కొంతమంది తట్టుకోలేకపోతున్నారని, అందుకే విషప్రచారం చేస్తున్నారని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలోని నిర్వాసితులకు మంచి జీవితాన్ని ఇవ్వాలనే కృతనిశ్చయంతో తమ ప్రభుత్వం ఉందన్నారు. నిర్వాసితులకు అద్భుతమైన టవర్స్ నిర్మించి అందులో ఉంచుతామని, వారి పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామన్నారు. బాధిత డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని తెలిపారు.నరెడ్కో నిర్వహిస్తున్న ప్రాపర్టీ షోను భట్టివిక్రమార్క సందర్శించారు. రియాల్టీ వ్యాపారుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బ్యాంకర్లతో చర్చించి రుణం అందేలా చూస్తామన్నారు. హైడ్రాపై ప్రతిపక్షాలు అనవసరంగా దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. పార్కులు, చెరువులు, గుట్టలను రక్షించేందుకే హైడ్రా అని స్పష్టం చేశారు.



# ఫిబ్రవరి 12 నుంచి మినీ మేడారం

ములుగుఅక్టోబర్ 26 ప్రజావినికిడి :
ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో జరుగబోయే మినీ మేడారం జాతర తేదీలు ఖరారు అయ్యాయి. 2025 ఫిబ్రవరి 12 నుంచి 15వ తేదీ వరకు జాతర జరుగనున్నట్లు అధికారులు తెలిపారు. జాతరకు సంబంధించిన ఏర్పాటు ప్రారంభించాలని రాష్ట్ర దేవాదాయ శాఖను మేడారం పూజారుల సంఘం శనివారం కోరింది. కాగా, ఈ మినీ మేడారం జాతరలో అమ్మవార్లను గద్దెలపైకి తీసుకొస్తారు. గద్దెలపైన ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మేడారం మహా జాతర జరుగుతుంది.మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా మేడారంలో నాలుగు రోజుల పాటు జాతరను గిరిజన సంప్రదాయంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈ నాలుగు రోజుల సమయంలో నిత్యం లక్షల మంది భక్తులు సమ్మక్క-సారలమ్మను దర్శించుకునేందుకు తరలివస్తుంటారు. సారలమ్మ సమ్మక్క గద్దెలకు చేరే నాటి నుంచి తిరిగి వన ప్రవేశం చేసేంత వరకు దాదాపు భక్తుల సంఖ్య కోటికి పైగా చేరుతుంది. రాష్ట్ర నలుమూలల నుంచి ఈ జాతరకు భక్తులు తరలి వస్తుంటారు.

## వెట్టిచాకిరీ నుంచి విముక్తి కోసం
# రోడ్డెక్కిన కానిస్టేబుళ్లు



ఏక్ పోలీస్ అమలు కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన
ఎస్పీ అఖిల్‌మహాజన్ కాళ్లపై పడి విలపించిన కానిస్టేబుల్
నల్లగొండలో సామూహిక సెలవులు పెట్టి నిరసనలు
28న యూనిఫాంలోనే సచివాలయం ముట్టడికి పిలుపు
39 మంది కానిస్టేబుళ్లపై సర్కారు వేటు

తెలంగాణ లో ఒకే పోలీస్ విధానాన్ని అమలు చేయాల ని డిమాండ్ చేస్తూ బెటాలియన్ కానిస్టేబుళ్లు కుటుంబ సభ్యులతో కలిసి శనివారం రాష్ట్రంలోని వివిధ పలు జిల్లాల్లో ఆందోళనలు చేపట్టారు. సెలవుల విధానం మార్చడంపై పోలీ స్ కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు గత కొద్ది రోజుల నుంచి ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. పాత సెలవుల విధానాన్ని కొనసాగించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బెటాలియ న్ల కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు,

మిగతా 2లో.



# ఇందిరమ్మ కోసం ప్రత్యేక యాప్

హైదరాబాద్,అక్టోబర్ 26 ప్రజావినికిడి :
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్‌ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని, రాజకీయ పార్టీలు, ప్రాంతాలు అనే బేధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఆయన తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పొంగులేటి పరిశీలించారు. ఈ యాప్‌లో ఒకటి రెండు మార్పు చేర్పులను మంత్రి సూచించారు. మంత్రి సూచనల ప్రకారం యాప్‌లో కొన్ని మార్పులు చేసి వచ్చే వారంలో యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

మిగతా 2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# రోడ్డు నిర్మాణ ప్రాజెక్టులకు సంబంధించిన అటవీ అనుమతుల సాధనలో నిర్లక్ష్యానికి తావు లేదు..

## మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,శ్రీమతి కొండా సురేఖ..

హైదరాబాద్,అక్టోబర్ 26 ప్రజావినికిడి : :రాష్ట్రప్రగతికి జీవనాడులైన రహదారుల నిర్మాణం.. అటవీ అనుమతులు లేక ఆగిపోతేఅది రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, జీవన ప్రమాణాల పెంపుకు ఆటంకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. శనివారం డా.బీ.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఛాంబర్ లో అటవీశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ తో కలిసి అటవీ అనుమతులపై రివ్యూ నిర్వహించిన మంత్రి.. అటవీ అనుమతుల సాధనలో ఆలస్యంపై ఇద్దరు మంత్రులు ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో 5 సంవత్సరాలుగా 7 రోడ్డు ప్రాజెక్టు పనులు, 4 సంవత్సరాలుగా 1 ప్రాజెక్టు,3 సంవత్సరాలుగా 20 ప్రాజెక్టులు,గత సంవత్సర కాలంగా 31 ప్రాజెక్టులు అటవీ అనుమతులు లేక ఆగిపోయాయని ప్రజల దైనందిన జీవితాలను ప్రభావితం చేసే ఇలాంటి రహదారులు అటవీ అనుమతులు లేక ఆగిపోవడం బాధాకరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు.ఐదేండ్లుగా ఇన్ని అనుమతులు పెండింగ్ లో ఉంటే ఇరు శాఖల అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి రాష్ట్ర ప్రగతికి ప్రతిబంధకంగా మారడం దారుణమని ఇద్దరు మంత్రులు అన్నారు.జరిగిందేదో జరిగిందని ఇక నుంచైనా మరింత కృషి చేసి అటవీ అనుమతులు సాధించాలని తెలిపారు. అంతేకాదు, అటవీ అనుమతుల సాధనను పర్యవేక్షించేందుకు ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో ఎస్ఈ స్థాయి అధికారిని ప్రత్యేకంగా నియమిస్తామని మంత్రి కొండా సురేఖకు తెలిపారు.కేంద్రం నుంచి అనేక రోడ్లకు అనుమతులు సాధించినప్పటికి అటవీ అనుమతులు లేక ఆగిపోవడంతో కొత్త రోడ్ల మంజూరీ గురించి ఆడగడం ఇబ్బందిగా మారిందని రాష్ట్రానికి మరిన్ని జాతీయ రహదారులను మంజూరీ చేయించాలంటే ముందు మంజూరీ అయిన రోడ్లను నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

సమావేశంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ.. డిఎఫ్ఓల స్థాయిలో ఉన్న 11 అటవీ అనుమతుల ఫైళ్ల ఆలస్యంపై అధికారులను ప్రశ్నించిన మంత్రి.. అటవీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ఫైళ్ల క్లియరెన్స్ లో అనవసర ఆలస్యం లేకుండా ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి హామి ఇచ్చారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనకున్న పరిచయాలతో రాష్ట్రానికి అనేక రోడ్లను మంజూరీ చేయిస్తున్నారని.. అందుకు అనుగుణంగా అటవీ శాఖ నుంచి మరింత సహకారం అందించాల్సిన



బాధ్యత మన భుజాలపైనే ఉందని అటవీ అధికారులకు ఆమే సూచించారు. కేంద్రం నుంచి ఏ శాఖకు రానన్ని నిధులు ఆర్ %ః% బీ శాఖకు మంజూరీ అవుతున్నాయంటే అది కేవలం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి కృషే కారణం అని తెలిపిన మంత్రి కొండా సురేఖ.. అందుకు అనుగుణంగా..అటవీ అనుమతులను వేగంగా సాధించేందుకు ఉమ్మడి జిల్లాల వారిగా పర్యవేక్షణాధికారులను నియమించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డోబ్రియల్ కు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బీ అటవీ అనుమతులను కోఆర్డినేట్ చేసేందుకు అటవీ శాఖ నుంచి ఒక ప్రత్యేక అధికారిని నియమించడంతో పాటు..ఫైళ్ళ క్లియరెన్స్ ఆలస్యం కావడానికి గల కారణాలను డిఎఫ్ఓ ల నుంచి వివరణ తీసుకోవాలని పిసిసిఎఫ్ డోబ్రియాల్ ను ఆదేశించారు.తన కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న 4 రోడ్డు ప్రాజెక్టు పనులకు సంబంధించిన అటవీశాఖ అనుమతుల ఫైళ్లను ఈ రోజే క్లియర్ చేస్తానని ఆమే తెలిపారు.రాష్ట్రానికి సంబంధించిన రోడ్డు ప్రాజెక్టుల అటవీ అనుమతులను పర్యవేక్షించే కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మరియు అటవీ శాఖ రీజినల్ ఆఫీసర్ త్రినాథరావు రాష్ట్రానికి సంబంధించిన అటవీ అనుమతుల ఫైళ్లను చిన్న చిన్న అంశాలపై వివరణలు అడుగుతూ కావాలని కాలయాపన చేయడం పట్ల సమావేశంలో ఇరువురు మంత్రులు ఆవేదనవ్యక్తం చేశారు.

కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి జరుగుతుంటే అండగా నిలబడాల్సిందిపోయి.. ఇలా చిన్న చిన్న సాంకేతిక కారణాలతో ఫైళ్లను జాప్యం చేయడం తగదని అన్నారు.అంతకు ముందు ఉప్పల్ ఎలివేటేడ్ కారిడార్ పై జరిగిన సమీక్షలో డిసెంబర్ చివరికల్లా ఒక స్లాబ్ ను పూర్తి చేయాలని మోర్త్ ఆర్ ఓ కృష్ణప్రసాద్,ఎస్ఈ ధర్మారెడ్డికి సూచించారు. సమావేశంలో పాల్గొన్న గాయత్రి యాజమాన్యం కూడా మంత్రి ఆదేశాలను పాటిస్తామని తెలిపారు.

ఈ సమీక్షలో ఆర్ %ః%బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, అటవీశాఖ ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్,ఆర్ %ః%బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, ప్రత్యేక కార్యదర్శి రెవెన్యూ (డిజాస్టర్ మెనేజ్ మెంట్) హరీష్, పీసీసీఎఫ్ డోబ్రియాల్, ఈఎన్సీ, సీఈ లతో పాటు మోర్త్ ఆర్ఓ కృష్ణప్రసాద్,ఇతర అటవీ,ఆర్ %ః%బీ, ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులు పాల్గొన్నారు.

# కొడంగల్ నుంచే రేవంత్ పతనం

హైదరాబాద్,అక్టోబర్ 26 ప్రజావినికిడి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత ఇలాఖాలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం పర్యటనలో ఉండగానే.. సొంత పార్టీకి చెందిన పలువురు నేతలు సీఎంకు షాకిచ్చారు. పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డితోపాటు.. బీఎస్పీ తరఫున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన నర్మద బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దాదాపు వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు కూడా కారెక్కారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ మాజీ ఎంపీపీ, బీఎస్పీ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నర్మదా, పలువురు కాంగ్రెస్ నాయకులు కారెక్కారు. వీరందరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించే దిశగా పని చేస్తామని నేతలు పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేశారని వారు ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని రేవంత్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిం చారని, అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికను పక్కన పెట్టారని.. కేవలం కమిషన్ల కోసం కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును చేపట్టారని ఆరోపించారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు పలు వర్గాల ఆందోళనలు, ధర్నాలతో తెలంగాణ అట్టుడుకుతోందని, మంత్రులు మాత్రం విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని వ్యాఖ్యానించారు. పదేళ్లు ప్రగతిపథంలో పరుగులు పెట్టిన తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గుతోందని, కాంగ్రెస్ నేతల ఆదాయం మాత్రం పెరుగుతోందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కలిసికట్టుగా పనిచేసి కొడంగల్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని నేతలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేయడంతో స్థానిక ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికలు పక్కనపెట్టి, కేవలం కమిషన్ల కోసం కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టారని మండిపడ్డారు. మొన్నటిదాకా రేవంత్ రెడ్డి తిట్టిపోసిన మెగా ఇంజనీరింగ్ కంపెనీకి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కంపెనీకి కాంట్రాక్టు కట్టబెట్టడం వెనక ఉన్న మతలబు ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. ధర్నాలు, రాస్తారోకోలతో తెలంగాణ అట్టడుకుతుంటే? మంత్రులు విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు.

# వెట్టిచాకిరీ నుంచి విముక్తి కోసం రోడ్డెక్కిన కానిస్టేబుళ్లు

(మొదటి పేజి తరువాయి)

ఈ క్రమంలోనే వారు ఏకంగా సెక్రటేరియట్ ఎదుట ఆందోళన చేశారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం పాత సెలవుల విధానాన్ని పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించింది. అయినా కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తున్నారు, ఇప్పటి వరకు కుటుంబ సభ్యులు ఆందోళన చేయగా శనివారం నుంచి కానిస్టేబుళ్లు యూనిఫాం వేసుకుని బెటాలియన్లలో ఆందోళనకు దిగారు. వరంగల్‌లోని మామునూర్, సిరిసిల్ల, మంచిర్యాల, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆందోళనలకు దిగారు.దీంతో ఆయా ప్రాంతాల్లో ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల తరహాలో తెలంగాణలోనూ ఒకే పోలీస్ విధానం అమలు చేయాలని బెటాలియన్ పోలీసుల కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఒకే పోలీస్ విధానం అమలయ్యే వరకు ఫ్యామిలీ వెల్ఫేర్ కల్పించాలన్నారు. బ్రిటిష్ కాలం నాటి విధి విధానాలను మార్చాలని స్పష్టం చేశారు. ఒకేచోట ఐదేండ్లు పోస్టింగ్ ఇచ్చి, కుటుంబాలకు కూడా సౌకర్యాలు కల్పించాలన్నారు. బెటాలియన్ వ్యవస్థలో ఫటిక్ పేరుతో చేసే వెట్టి చాకిరిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారుల ఇండ్లలో బానిస బతుకుల నుంచి విముక్తి కల్పించాలన్నారు. హెూం శాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి, విధివిధానాలు, జీవనశైలి ఒకే విధంగా ఉండాలని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా, మామునూరు క్యాంపులో మొదలైన ఆందోళన సెక్రటేరియట్‌కు చేరింది. క్రమంగా రాష్ట్రంలోని అన్ని బెటాలియన్లకు పాకింది. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం, నల్గొండ రూరల్, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాలలో నిరసనలు చేపట్టారు.

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓవర్‌బ్రిడ్జిపై 13వ పటాలం పోలీసు భార్యలు తమ పిల్లలు, కుటుంబ సభ్యులతో ఆందోళనకు దిగారు. గత రెండు రోజులుగా వీరు తమ ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఓవర్‌బ్రిడ్జి వద్ద రాస్తారోకో కార్యక్రమంలో ప్లకార్డులు ప్రదర్శించి వెంటనే ఏక్‌పోలీసు విధానం అమలు చేయాలని నినాదాలు చేశారు. పేరుకే పోలీసు ఉద్యోగం తమ భర్తలు వెట్టిచాకిరి చేస్తున్నారని, విశ్రాంతి లేకుండా విధులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాలకు సరైన సమయం కేటాయించలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా, మునూర్ బెటాలియన్ ఆవరణలో ఏకంగా యూనిఫాం ధరించిన పోలీసులే నిరసనకు దిగారు. 'ఏక్ పోలీస్ ముద్దు.. టిజిఎస్‌పిఎస్‌పికో హఠావో.. ఏక్ పోలీస్ బనావో' అంటూ నినాదాలు చేశారు. నల్లగొండ జిల్లా అన్నెపర్తి బెటాలియన్‌లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంపై కానిస్టేబుళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబును సస్పెండ్ చేయాలని నిరసనకు దిగారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ కుటుంబ సభ్యుల పట్ల నోటికి వచ్చినట్టు మాట్లాడాడని ఆరోపించారు.

తక్షణమే సైదాబాబుని సస్పెండ్ చేయాలని, లేనట్లయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బందోబస్తు విధుల్లో ఉన్న ఎస్ఐ సైదాబాబు వద్దకు కానిస్టేబుళ్లు రావడంతో బెటాలియన్ అధికారులు అతనిని అక్కడిని నుంచి పంపించేశారు. తమ భర్తలతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని, 8 గంటలకు పైగా డ్యూటీ చేస్తుండటంతో ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయంటూ పోలీసు భర్తల కోసం భార్యలు, కుటుంబ సభ్యులు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లిలో రోడ్డెక్కారు. ప్రధాన రహదారిపై 6వ బెటాలయిన్ కానిస్టేబుళ్ల భార్యలు ధర్నా చేపట్టారు. బెటాలియన్ కానిస్టేబుళ్లకు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తరచూ పోస్టింగ్‌లు మార్చడంతో తమ పిల్లల చదువులకు ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని, తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. రంగారెడ్డి జిల్లా , ఇబ్రహీంపట్నంలో పోలీసు కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యుల రాస్తారోకో ఉద్రిక్తతకు దారితీసింది.

రాష్ట్రమంతా ఒకే పోలీస్ విధానం అమలు చేయాలంటూ ఇబ్రహీంపట్నంలోని నాగార్జునసాగర్ హైవేపై కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు నిరసనకు దిగారు. హెూం శాఖ సిఎం రేవంత్‌రెడ్డి చేతుల్లోనే ఉందని, తమ బతుకులు కూడా ముఖ్యమంత్రి చేతుల్లోనే ఉన్నాయంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో పెద్దఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు వారిని అక్కడి నుంచి తరలించేందుకు యత్నించగా తోపులాట చోటుచేసుకుంది. మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి వారిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో ధర్నా ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది.

ఇదిలావుండగా, బెటాలియన్ కానిస్టేబుళ్లు చేస్తున్న ఆందోళనపై డిజిపి జితేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమక్షశిణతో కూడిన ఫోర్స్‌లో ఉంటూ ఆందోళనలు చేయడం సరికాదన్నారు. బెటాలియన్ పోలీసులు ఆందోళనకు దిగిన నేపథ్యంలో ఆయన శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సెలవులపై పాత పద్ధతే అమలు చేస్తామని చెప్పినప్పటికీ మళ్లీ ఆందోళనలకు దిగడం సరికాదన్నారు. ఆందోళనల వెనుక ప్రభుత్వ వ్యతిరేక శక్తులు ఉన్నాయనే అనుమానం ఉందని వ్యాఖ్యానించారు. ఆందోళనలు చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. మన దగ్గర ఉన్న రిక్రూట్మెంట్ వ్యవస్థను అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. పోలీసు డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తూ సామాన్య జనానికి ఇబ్బంది కలిగేలా రోడ్లపై వచ్చిన పోలీసులపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో ముందడుగు

(మొదటి పేజి తరువాయి)

యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ముఖ్యమంత్రితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.కాగా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ ను నిర్మిస్తామని మెఘా కంపెనీ ప్రకటించింది. హైదరాబాద్ శివారు ప్రాంతమైన కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీ నిర్మాణానికి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు. అక్కడ అధునాతన బోధన సదుపాయాలతో పాటు విద్యార్థులకు అన్ని వసతులు ఉండేలా క్యాంపస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్యాంపస్ నిర్మాణానికి ముందుకు వొచ్చిన మెఘా కంపెనీకి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్ నిపుణులతో తయారుచేయించిన యూనివర్సిటీ భవన నిర్మాణ నమూనాలను, డిజైన్లను ఈ సమావేశంలో ప్రదర్శించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం తరఫున అందుకు అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇల్లు

(మొదటి పేజి తరువాయి)

సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి హైబ్రీడ్ అన్యూటీ మోడ్ అనే నూతన విధానానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్(జిహెచ్ఎంసి) పరిధిలోని రో డ్లను రాష్ట్ర రహదారుల నిర్మాణానానికి ఇదే విధానం అ మలు చేయాలని నిర్ణయించింది. ఉమ్మడి జిల్లాలను ప్రాతిపదికన రహదారుల నిర్మాణం చేపట్టాలని కేబినెట్ నిర్ణ యం తీసుకుంది. వచ్చే నాలుగేళ్లలో రహదారుల నిర్మాణానికి రూ.25 వేల నుంచి 28 వేల కోట్ల ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ రహదారుల పిపిపి పద్దతిలో చేపట్టాలని కేబినెట్ నిర్ణయించింది. ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూ మిని కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ములుగు జిల్లా ఏటూరు నాగారంను రెవెన్యూ డివిజన్ చేస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీ గా అప్‌గ్రేడ్ చేస్తూ మంత్రివర్గం సమావేశం నిర్ణయం తీసుకుంది. మెట్రో రైలు మార్గాల విస్తరణకు కేబినెట్ గ్రీన్ సి గ్నల్ ఇచ్చింది. మూడు మెట్రో రైలు మార్గాలు నాగోల్ నుంచి ఎల్‌బినగర్, ఎల్‌బి నగర్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు,ఎల్‌బినగర్ నుంచిహయత్ నగర్‌కు, రాయదుర్గం నుంచి కోకాపేట, మియాపూర్ నుంచి రాయదుర్గం కు కేబినెట్ ఆమోదం తెలిపింది. పిపిపి పద్దతిలో మెట్రో విస్తరణకు రూ. 24,269 కోట్లతో రూపొందించిన ప్రతిపాదనను కేంద్రం ఆమోదానికి పంపించాలని నిర్ణయించిం ది. మెట్రో విస్తరణతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు నగరవాసులకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరనుంది. రెరాలో 54 ఉద్యోగాల భర్తీకి టిజిపిఎస్‌సికి ఆదేశాలు ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రా ష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 2 డి.ఎల చెల్లింపులకు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దీపావళి కానుకగా వెంటనే ఒక డి.ఎ చెల్లించనున్నట్లు మంత్రి ప్రకటించారు. మరో డి.ఎ వచ్చే ఏడాది ఏప్రిల్‌లో చెల్లించాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. పెండింగ్‌లో ఉన్న ఐదు డి.ఎలకు రెండు ఇవ్వడానికి మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. 317, 46 జిఒల వల్ల ఉద్యోగస్థులు, నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు పేర్కొన్నారు

# ఇందిరమ్మ కోసం ప్రత్యేక యాప్

(మొదటి పేజి తరువాయి)

కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తామని, ఇందుకు కావాల్సిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయని ఆయన వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని యాప్‌లో తెలుగు వెర్షన్ ఉండేలా చూడాలని మంత్రి అధికారులకు సూచించారు. లబ్ధిదారుల ఎంపిక నుంచి ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యేవరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతవరకు వాడుకోవాలని మంత్రి పేర్కొన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని, దీనిని దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలని ఆయన సూచించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
ఆదివారం 27 అక్టోబర్ 2024

## గడ్డి అన్నారం డివిజన్ లోని బాక్స్ డ్రైన్స్ సమ్యను తీరుస్తా..

### ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
శనివారం రోజు ఎల్బీనగర్ శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో గడ్డిఅన్నారం డివిజన్ రెడ్డి బ్రదర్స్ చుట్టుప్రక్కల ప్రజలు అలాగే వివేకానంద నగర్ చుట్టుపక్కల ప్రజలు కలవడం జరిగింది.గతంలో రెడ్డి బ్రదర్స్ గల్లీ నుంచి వివేకానంద నగర్ వరకు 1200 ఏం.ఏం.డయా ట్రంక్ లైన్ నిర్మించడం జరిగింది.అయితే అట్టి స్థానంలో నూతన బాక్స్ డ్రైన్స్ నిర్మాణం చేపట్టదలచుకున్నా నేపథ్యంలో కాలనీవాసులు వచ్చి మాకు ఎలాగూ ట్రంక్ లైన్ నిర్మించడం జరిగింది.కావున సరూర్ నగర్ చెరువు నుంచి వచ్చే వరదనీరు పోవడానికి నూతన బాక్స్ డ్రైన్స్ నిర్మాణం డివిజన్ పరిధిలో మరొక చోటకు తరలిస్తే అట్టి కాలనీవారికి ప్రయోజనం ఉంటుంది అని వారు సుధీర్ రెడ్డిని కోరడం జరిగింది.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,మీరు కోరిన విధంగా గడ్డిఅన్నారం డివిజన్ నందు అవసరం ఉన్న ప్రదేశంలో నూతన బాక్స్ డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,రమేష్ ముదిరాజ్,రమణరెడ్డి,యాదాశంకర్,దేవేందర్ రెడ్డి పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## కొత్తపేట డివిజన్ సమస్యల పై జోనల్ కమిషనర్ కు వినతి..

### కార్పొరేటర్ పవన్ కుమార్..

ప్రజావినికిడి,(క్రొత్తపేట):
శనివారం రోజు ఎల్బీనగర్ సర్కిల్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసి డివిజన్ సమస్యల పైన వినతి పత్రాన్ని అందజేసిన కొత్తపేట్ డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్
కొత్తపేట డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో వున్నటువంటి సమస్యలపైన జోనల్ కమిషనర్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేసిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోడి పవన్ కుమార్ మూసి పరివాహక ప్రాంతంలో వున్నటువంటి సత్యనగర్,జనప్రీయ అపార్ట్మెంట్ మూసి బాధితులసమస్యలను వివరించారు.అపార్ట్మెంట్ సంబంధించిన స్థలం అంత పట్ట భూములని వాటికి హెచ్ఎండిఏ అనుమతులు కూడా వున్నాయని హైడ్రా చర్యలు వెనక్కి తీసుకునేలా చొరవ తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం జోనల్ కమిషనర్ సత్యనగర్ అపార్ట్మెంట్ కి సంబంధించిన ఫైల్ పక్కకు పెట్టడం జరిగిందని కార్పొరేటర్ కు తెలియజేశారు.
అనంతరం డివిజన్ లో నూతన సీసీ రోడ్డు నిర్మాణం కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు చేయించాలని కోరారు.
కొత్తపేటలో విది దీపాల కొరత ఎక్కువగా ఉందని తెలియజేశారు, కొత్తపేట విలేజ్, ఓల్డ్ కొత్తపేట,సత్యనగర్ జనప్రియలో ఐమాక్స్ మోడ్రన్ లైట్స్ మరమ్మతులు చేయించాలని తెలియజేశారు.
అనంతరం డివిజన్ లో వున్నటువంటీ వివిధ సమస్యలను వివరించారు. అనంతరం డివిజన్లో



వున్నటువంటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## జోనల్ కమిషనర్ కు పలు సమస్యల పైన వినతిపత్రం అందజేసిన నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..





ప్రజావినికిడి,(నాగోల్):
శనివారం రోజు ఎల్బీనగర్ సర్కిల్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసి నాగోల్ డివిజన్ సమస్యల పైన వినతి పత్రాన్ని అందజేసిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్నాగోల్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో ఉన్నటువంటి సమస్యలపైన జోనల్ కమిషనర్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేసిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ బండ్లగూడ పెట్రోల్ బంక్ నుండి ఆనంద్ నగర్ తాజా హోటల్ వరకు వేస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను తొందరగా పూర్తి చేయాలని అని,కాలనీ వాసులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.అనంతరం డివిజన్ లోని నూతన సీసీ రోడ్డు నిర్మాణాలు,కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు, ఓపెన్ జిమ్ లు చేయించాలని కోరారు.అనంతరం డివిజన్ లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దీపావళి నిత్యవసర సరుకుల పంపిణీ..

**25 కిలోల బియ్యం, వస్త్రాల పంపిణీ..**

**హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్..**

**కానుకల పంపిణీ దాత కౌన్సిలర్ గడ్డం మాధురి నందకిషోర్..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
దీపావళి పండుగను పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ పరిశుద్ధ కార్మికులకు ఉచితంగా సరుకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తోపాటు మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ హాజరయ్యారు.25 వ వార్డు మహిళా కౌన్సిలర్ గడ్డం మాధురి నందకిషోర్ దంపతులు ముఖ్య అతిధుల చేతిలో మీదుగా పరిశుద్ధ కార్మికులకు 25 కేజీల బియ్యం,వస్త్ర దానం చేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసినఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై మాట్లాడుతూ,మనకు కలిగిన వాటిలో కొంత పేదలకు పంచడం ఎంతో పుణ్యకార్యం అని అన్నారు.ప్రతి ఒక్కరు దానగుణాన్ని అలవర్చుకోవాలని, నందకిషోర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆహ్వానితులను కౌన్సిలర్ మాధురి నందకిషోర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్,కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్,కాను అంతయ్య,రెటికల్ నందీశ్వర్,అలాగే ఆర్యవైశ్య సంఘం సభ్యులైన బెజూగం రమేష్,ఏంసాని శ్రీనివాసులు,పెద్ది రాము,గడ్డం ఆంజనేయులు,అశోక్, పోశెట్టి,శ్రీశైలం, తిరుపతయ్య,ఎల్కుర్తి వీరేష్,ఆర్ఎంపి సుజిత్,ప్రకాష్ గౌడ్,బహదూర్ గూడ శ్రీనివాసులు, మున్సిపాలిటీ పారిశుధ్య కార్మిక సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త త్యాగాలతో నిర్మాణమైన పార్టీ బీజేపీ..

**కష్టపడి పని చేసే కార్యకర్తలనే పార్టీ గుర్తిస్తుంది.. - రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలకే ప్రాధాన్యత..**

**క్రియాశీలక సభ్యత్వం కోసం 100కు పైగా మెంబర్లను చేర్పించండి.. - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**

ప్రజావినికిడి,(కొత్తూరు):
బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామం లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం మెంబర్షిప్ కార్యక్రమంలోపాల్గొన్నారు.
వారితో పాటు బీజేపీ సీనియర్ నాయకులు మాణిక్యం,మండల అధ్యక్షులు మంగలి రమేష్,శివలింగం, కుమార్,మహేష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా
నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని బీజేపీ లో కష్టపడి పని చేసే కార్యకర్తలను పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని,అదేవిదంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా పార్టీ కార్యకర్తలకే ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.స్థానిక సమస్యలపై కార్యకర్తలు నిరంతరం



ప్రశ్నించాలని అన్నారు.క్రియాశీలక సభ్యత్వం కోసం ప్రతీ ఒక్క కార్యకర్త 100కు పైగా మెంబర్షిప్ చేయాలనీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చి నెరవేర్చడం లో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు.అనేక హామీలు ఇచ్చి రైతులను,మహిళలను,విద్యార్థులను,నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందని అన్నారు.
కాబట్టి దేశంలో అత్యధికమైన మెంబర్లుగా ఉన్న పార్టీ బీజేపీ అని,దేశ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమని అన్నారు.
2047 వరకు అభివృద్ధి దేశం కోసం మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని,ఇందులో భాగంగా అందరూ బీజేపీ లో సభ్యులుగా చేరి,వికసిత్ భారత్ నిర్మాణం లో భాగస్వాములు అవ్వండని అన్నారు.
అన్ని పార్టీల కన్నా బీజేపీ భిన్నమైందని,సిద్ధాంతాలతో నిర్మాణమైన పార్టీ బీజేపీ అని అన్నారు.
రెండు ఎంపీ సీట్లతో ప్రారంభమైన బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ గా ఆవిర్భవించిందని అన్నారు.క్రమ శిక్షణ నిబద్ధత తో బీజేపీలో పని చేస్తే కార్యకర్తలను నాయకులుగా గుర్తించే పార్టీ బీజేపీ అని,కాబట్టి అందరూ నిత్యం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ,భరతమాత సేవలో కొనసాగాలని కోరారు.

## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
శనివారం రోజు బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మర్యాదపూర్వకంగా కలిసారు.ఇరు రాష్ట్రాల తాజా రాజకీయ పరిస్థితులతో పాటు రెండు రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాల తీరుతెన్నుల గురించి ఇరువురు నేతలు చర్చించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆర్ఆర్ఆర్, మూసీ శుద్ధీకరణ గురించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వాసంశెట్టి సుభాష్ కు వివరించగా ఆంధ్రప్రదేశ్ తో అనుసంధానించే ఎన్.హెచ్-65 విషయంలో మీరు చూపిన చొరవ వల్ల ఆంధ్రా తెలంగాణ మధ్య రవాణా పరిస్థితులు మరింత మెరుగుపడతాయని ఈ సందర్భంగా వాసంశెట్టి సుభాష్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదాయం మస్తు సౌకర్యాలు సుస్తు..

**ఉసిరికాయల పల్లిలో ఇదొక వింత..**

**శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవాలయం వద్ద భక్తుల దీనస్థితి..**

**ఆలయ భూములపై అజమాయిషీ ఎవరిది..?**

**ఇప్పటికే దేవదాయ శాఖకు అందిన ఫిర్యాదులు..**

**ఆరా తీస్తున్న సచివాలయం..**

ప్రజావినికిడి (ఖమ్మం జిల్లా):అక్టోబర్ 26,
సింగరేణి ఉసిరికాయ ల పల్లి లోని శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవాలయం చరిత్ర గొప్పది.అయితే ఆలయ భూముల విషయంలో లీలలు ఎన్నో తవ్విన కొద్దీ చాలా రహస్యాలు బయట పడుతున్నాయి.ప్రజల్ని మోసం చేశారు సరే కానీ ప్రజల నమ్మకాలను కూడ మోసం చెయ్యడం ఎలా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఖమ్మం జిల్లా పరిధిలోని సింగరేణి



మండలంలోని ఉసిరికాయల పల్లిలో చారిత్రాత్మకమైన ఈ ఆలయం యాత్ర జరిగినప్పుడల్లా లక్షలాదిమంది భక్తులు అయితే దేవదాయశాఖ నిర్లక్ష్యం అక్కడ పాలకవర్గం పేరిట జరుగుతున్న అక్రమాలు భక్తులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.ప్రభుత్వాన్ని, అధికారుల్ని ఎలా పల్టీ కొట్టించారు విచిత్రం.548/145 సర్వే నెంబర్ గల భూమి అసలు మీదే కాదు అనే చర్చ ఉంది. అది బోడ అనిల్ తండ్రి పేరు భద్రు అనే వ్యక్తికి సంబదించినది.అది కూడ తెలంగాణా ప్రభుత్వ ఆవిర్భావానికి ముందే అంటే సుమారుగా ఒక నేల ముందే. అంటే 02జూన్ 2014 తెలంగాణా ఆవిర్భావం జరిగింది. అయితే ఈ సందర్భంగా అనేక అక్రమాలకు తెరలేవడం విశేషం. తమరి కానీ తమరి భూమిని తమరు ఏకంగా తెలంగాణా ప్రభుత్వ పాలనా మొదలవ్వక మునుపే 01మే2014నే దేవాదాయ ధర్మాదాయ శాఖ కు ఏలా రాసిచారు? అనేది ప్రశ్న.మీకు తెలంగాణా సర్కార్ అసలు పాలన మొదలు పెట్టక మునుపే ఏలా మీ దగ్గర తెలంగాణా సర్కార్కు సంబదించిన రాజముద్ర అలాగే తెలంగాణా లోగో ముద్ర మీకు ఏలా వచ్చింది అనేది సర్వత్రా చర్చంశానియంగా మారింది.
ఈ అంశం పై పూర్తి వివరాలు , డాకుమెంట్స్ మెయింటనెన్స్ గురించి తెలుసుకోవడానికి వెళ్లిన వారికి విచిత్రమైన పరిస్థితి వీరు వ్యవహరిస్తున్న వీరిని ఏమనాలో అర్థం కాలేదు.దేవాలయ ప్రాంగణంలో ఉన్న, ఎప్పుడో కట్టించిన మూడు నాలుగు బాత్రూంలు మెయింటనెన్స్ లేక నిరూపయోగంగా మారి శిధిలావస్థకు చేరుకుంది.దాని వెనకాలే గత్యంతరం లేక ముగ్గురు నలుగురు అమ్మ వారి దర్శనార్థం వచ్చిన మహిళా భక్తులు ఓపెన్ ఏరియాలో స్నానం చేస్తుండటం చూసి విలేకరి మనస్సు చలించి పోయింది. అట్టి సంఘటనను ఫోటో తియ్యడం సరికాదని ఫోటో తీయలేదు.



# పెద్ద అంబర్ పేట్ 6 వార్డులో సిసి రోడ్డు పనులు ప్రారంభం..

పెద్దఅంబర్ పేట్ (ప్రజా వినికిడి):



పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కౌన్సిలర్ పసుల రాజేందర్ 6వ వార్డులో 30 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు పనులను శనివారం నాడు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ నూతన చైర్మన్ పండుగల జయ శ్రీ రాజు,వైస్ చైర్మన్ చామ సంపూర్ణ శేఖర్ రెడ్డి,కమీషనర్ రవీందర్ రెడ్డి,స్థానిక కౌన్సిలర్లు,హాజరయ్యారు. అనంతరం చైర్మన్ జయశ్రీ రాజు,వైస్ చైర్మన్,కౌన్సిలర్ పసుల రాజేందర్ మాట్లాడుతూ,పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, అందులో భాగంగా 6వ వార్డులో 30 లక్షల నిధులతో సిసి రోడ్డులు ప్రారంభించామని వారు అన్నారు. ఈ పనులు స్థానిక ప్రైమరీ స్కూల్ వెనకాల నుండి ఆకుల కృష్ణ ఇంటి వరకు, ఆకుల కృష్ణ ఇంటి నుండి విద్యా భవన్ జిల్లా పరిషత్ రోడ్డు వరకు,పాశం రఘుమారెడ్డి నుండి కప్పల రాము ఇంటి వరకు,ముదిగొండ బిక్షపతి ఇంటి నుండి మహమ్మద్ బురన్ ఇంటివరకు,కందికట్ల బుచ్చిరెడ్డి నుండి వంగూరు సురేష్ ఇంటి వరకు,ఈగ నరసింహ ఇంటి నుండి సైడ్15 మీటర్ల సీసీ రోడ్డు ప్యాచ్ వర్క్,కర్తల నారాయణరెడ్డి ఇంటి నుండి సైడ్ 15 మీటర్లు సీసీ రోడ్ ప్యాచ్ వర్క్,పుష్పమ్మ ఇంటి నుండి డొప్ప పొన్నమ్మ ఇంటి వరకు సిసి రోడ్ ప్యాచ్ వర్క్,హనుమాన్ టెంపుల్ నుండి చల్లూరి నారాయణరెడ్డి ఇంటి వరకు , వేగవంతంగా పనులు జరుగుతాయి అని వారన్నారు. సీసీ రోడ్డు పనులకు స్థానిక ప్రజలు సహకరించాలని వారన్నారు. ఈ ప్రారంభానికి ముఖ్యఅతిథిలుగా వచ్చిన చైర్మన్,వైస్ చైర్మన్,కమిషనర్, కౌన్సిలర్లకు, కాలనీవాసులుకు, స్థానిక నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్ పేట మున్సిపల్ చైర్మన్ పండుగల జయశ్రీ రాజు,వైస్ చైర్మన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి,కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి,మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి,కాలనీ వాసులు,స్థానిక నాయకులు,పడమటి మహిపాల్ రెడ్డి,ఈగ నరసింహ,ఆడాల శ్రీనివాసు,దాసరి నర్సింగరావు,ఉప్పరి మహేష్,దాసరి శ్రీకాంత్,కప్పాల రాములు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బిల్లు కట్టకుంటే డ్రైనేజ్ కట్..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
అంబర్పేట్ డివిజన్ ప్రేమ్ నగర్ లో గత రెండు సంవత్సరాల నుంచి మంచినీరు రావడం లేదని స్థానికులువాపోతున్నారు. అలాగే వచ్చిన నీళ్లు నాలుగు బిందల కంటే ఎక్కువరావడం లేదన్నారు. మురికి నీరుతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక ప్రజలు జలమండలిఅధికారులకు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పుడు జలమండలి సిబ్బంది వచ్చి బిల్లు కట్టాల్సిందేనని లేదంటే మీ డ్రైనేజీ కనెక్షన్ కట్ చేస్తామని బెదిరింపులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నాణ్యమైన నీరు అందించి బిల్లు చెల్లింపుకు అడగాలని అన్నారు. కానీ జలమండలి సిబ్బంది స్థానిక ప్రజలకు ముక్కు పిండి వసూలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, అంబర్పేట్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

# జర్నలిస్టుల అక్రెడిటేషన్ల జీవో 1395 ను సవరించాలి..

## మీడియా అకాడమీ ఛైర్మన్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకోవాలి..

## అక్రెడిటేషన్ల విధి విధానాల కమిటీలో జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి..

## మంత్రి పొంగులేటికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డులకు సంబంధించి నియమ నిబంధనల మార్పు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో 1395 లోపభూయిష్టంగా, ఏకపక్షంగా ఉందని ఈ జీవోను వెంటనే సవరించి ప్రభుత్వం వేసిన అన్ని జర్నలిస్టు సంఘాలకు,చిన్న పత్రికలకు,మహిళా జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్. (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,బండి విజయ్ కుమార్,ఎల్గోయి ప్రభాకర్,తదితరులు శనివారం రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు,రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ గురుతర బాధ్యతలను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు సమాజం బాగోగులే లక్ష్యంగా పనిచేస్తూ సర్కారుకు సహకరిస్తున్నారని, అలాంటి జర్నలిస్టులకు గుర్తింపు కోసం ప్రభుత్వం సమాచార శాఖ నుంచి అక్రెడిటేషన్ కార్డులను ఇస్తున్నదని అన్నారు. తెలంగాణలో 2015 లో అక్రెడిటేషన్ రూల్స్ తో పాటు జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జీవో 239 ను అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందని,రూల్స్ ఫ్రేమ్ చేయడానికి మాజీ సంపాదకులు రామచంద్ర మూర్తి నేతృత్వంలో అల్లం నారాయణ, కే. శ్రీనివాస్ రెడ్డి, క్రాంతికిరణ్,కే.శ్రీనివాస్ ఇతర సీనియర్ ఎడిటర్లతో కలిపి కమిటీ వేసి అక్రెడిటేషన్ ల మార్గదర్శకాలు రూపొందించారని తెలిపారు. వాటిని జీవో 239 ద్వారా ఆమోదించి గత పదేండ్లుగా అమలు చేస్తున్నారని, అయితే తాజాగా అక్రెడిటేషన్ రూల్స్ మార్చేందుకు ప్రభుత్వం జీవో 1395 ను జారీ చేసిందని, అయితే ఈ జీవో అసంబద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ జీవో కు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవో లో సీనియర్ ఎడిటర్ లు కాకుండా మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక జర్నలిస్టు యూనియన్ చెందిన వారికే ప్రాతినిధ్యం కల్పించారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన జీవో 239 ప్రకారం మూడు జర్నలిస్టు సంఘాలకు అవకాశం ఇవ్వాలని, కానీ ఇవ్వలేదని, అలాగే చిన్న పత్రికలను,మహిళా జర్నలిస్టులను పట్టించుకోలేదని వారు మంత్రితో అన్నారు. మీడియా అకాడమీ కనుసన్నల్లో ప్రభుత్వం ఏకపక్షంగా జారీ చేసిన ఈ కొత్త జీవోను ఖచ్చితంగా సవరించిన తరువాతే అక్రెడిటేషన్ కార్డుల నిబంధనలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. గతంలో నిబంధనలు రూపొందించిన పెద్దమనుషులే మళ్లీ ఇప్పుడు కొత్త నిబంధనల జపం చేస్తున్నారని,మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక యూనియన్ గానీ,మీడియా అకాడమీ గానీ జర్నలిస్టులఅక్రెడిటేషన్ల విషయంలో వాస్తవాలు చెప్పడం లేదని విమర్శించారు. తన ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు ఆ యూనియన్ తప్పుడు చర్యలకు పాల్పడుతుందని, దానికి మీడియా అకాడమీ ఛైర్మన్ మద్దతు ఇస్తూ ప్రభుత్వాన్ని జర్నలిస్టుల్లో పలుచన చేసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఏకపక్ష ధోరణి,తప్పుడు నిర్ణయాల వల్ల ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉందని,ఈ నిబంధనల వల్ల జర్నలిస్టులకు అందరికీ న్యాయం జరగడం లేదని,ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పునరాలోచించి తాజా జీవో 1395 ను సవరించాలని వారు కోరారు. జర్నలిస్టు సంఘాలతో పాటు చిన్నపత్రికలకు, మహిళా జర్నలిస్టులకు కమిటీలో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ హనుమంతరావుకు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ జగన్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు సలీమా,చంద్రశేఖర్,రాజశేఖర్,నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి,హెచ్ యూజే కార్యనిర్వాహక కార్యదర్శి నాగవాణి, పి.విజయ తదితరులు ఉన్నారు.

# దక్షిణ కొరియా సీయోల్ నగర పర్యటన ముగించుకొని వచ్చిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగన్నకు స్వాగత సుమాంజలు..

## అబ్దుల్లాపూర్ మెట్టు మాజీ ఎంపీటీసీ టు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్..



ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్): మండలం:దక్షిణ కొరియా రాజధాని సీయోల్ నగరంలోహన్ నది. ఇతర ప్రాంతాలను పరిశీలించి మన హైదరాబాద్ ముసి నదిని అదే తరహాలో చేయాలని అవగాహన పర్యటన పూర్తి చేసుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ మా రంగన్నకు స్వాగతం సుమాంజలి తెలియజేస్తున్నామని అబ్దుల్లాపూర్ మెట్టు మాజీ ఎంపీటీసీ టు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్ తెలిపారు.

# ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ కళాశాలలో త్వరలో ప్రారంభించబోయే నూతన భవన నిర్మాణానికి సంబంధించిన పనులను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. సాంకేతిక నిపుణులను కలుసుకున్న ఎమ్మెల్యే శంకర్ వారితో నిర్మాణానికి సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే వెంట పలువురు స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# ట్రోలింగ్ చేస్తే లీగల్ నోటీసులు ఇస్తా...

## నాకు దొరికితే బట్టలూడదీసి కొడతా: జగ్గారెడ్డి

**తనపై, సీఎంపై, ఇతర కాంగ్రెస్ నేతలపై ట్రోలింగ్ చేస్తున్నారని ఆగ్రహం**

**బీఆర్ఎస్ సోషల్ మీడియా ఓ దండుపాళ్యం బ్యాచ్‌లా తయారైందని ఆగ్రహం**



హైదరాబాద్,అక్టోబర్ 26 ప్రజావినికిడి :
తాను అనని మాటలను అన్నట్లుగా ట్రోలింగ్ చేస్తే లీగల్ నోటీసులు ఇస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి హెచ్చరించారు. తనను ఇష్టారీతిన ట్రోలింగ్ చేస్తున్న వారు తనకు దొరికితే బహిరంగంగానే బట్టలు ఊడదీసి కొడతానని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తనపై, సీఎంపై, ఇతర కాంగ్రెస్ నేతలపై చేస్తున్న ట్రోలింగ్ పట్ల ఆయన తీవ్రంగా స్పందించారు. ఇటీవల కొంతమంది సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రుల మీద కూడా సోషల్ మీడియా వేదికగా అవాకులు, చెవాకులు పేలుతున్నారని జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ నాయకుల ప్రసంగాలను ఇష్టారీతిన ఎడిట్ చేసి ట్రోలింగ్ చేస్తున్నారని ఆరోపించారు. తాను ఓ మహిళా కలెక్టర్‌ను బూతులు తిట్టినట్లు సోషల్ మీడియాలో దారుణమైన పోస్టులు పెడుతున్నారన్నారు. కానీ తాను ఏ కలెక్టర్‌నూ దూషించలేదని జగ్గారెడ్డి వివరణ ఇచ్చారు. సోషల్ మీడియాలో తమపై జరుగుతున్న ప్రచారం సరికాదన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ఓ దండుపాళ్యం బ్యాచ్‌లా తయారయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సదర్ సమ్మేళన మహోత్సవానికి రంగరాయ ప్రసాద్ కు ఆహ్వానం..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి 03-11-2024 ఆదివారం నిజాంపేట లో నిర్వించనున్న సదర్ సమ్మేళన మహత్సవము కి ముఖ్య అతిథిగా హాజరు కావలసినదిగా ఎన్ఎంపి బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ని ఆహ్వానించిన యాదవ సంఘం సభ్యులు,సురేష్ యాదవ్,కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ నగర్ లో ఘనంగా గ్యార్మి ఉత్సవాలు

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ రంగారెడ్డి నగర్ పరిధి గాంధీ నగర్ లో గ్యార్మి ఉత్సవాలలో పాల్గొన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.శివకుమార్,సుబ్బా రెడ్డి,భాస్కర్ రెడ్డి, ఉస్మాన్,తాహెరా?న్,ఇర్ఫాన్,సల్మాన్,మున్నా,అహ్మద్,ఫిరోజ్,తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ఆర్థిక విధానాలను ఎన్‌డిఎ పక్షాలు చర్చించాలి !



హైదరాబాద్,అక్టోబర్ 26 ప్రజావినికిడి :

గత దశాబ్ద కాలంగా మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజల నడ్డి విరిచేలా చేస్తున్నాయి. ధరలు పెరగడం, పేదలు చితికి పోవడం అన్నది సమాంతరంగా సాగుతోంది. అయినా కిందిస్థాయిలో ఏం జరుగు తున్నదో తెలుసుకోలేక పోతున్నారు. కనీసం ఇప్పటికైనా ఎన్‌డిఎ పక్షాలు ఆలోచనచేయాలి. ప్రజలపై మోపుతున్నా భారాలను తగ్గించాలి. ధరల పెరుగుదలపై చర్చించాలి. మోడీ ఆర్థిక విధానాలను చర్చించాలి. లేకుంటే ఎన్‌డిఎ పక్షాలు కూడా ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదు. కేవలం కార్పోరేట్ శక్తులు బలపడుతున్న తీరు ప్రజలను కలచి వేస్తోంది. పేద,సామాన్య ప్రజలు ఎంతగా చితికి పోతున్నారో గమనించడం లేదు. జిఎస్టీ కారణంగా వస్తువుల ధరలు పెరిగితే ఎవరికి నష్టమో ఆలోచన చేయడం లేదు. దేనిని వదలకుండా జిఎస్టీ పరిధిలోకి తీసుకుని వచ్చినంత మాత్రాన, ప్రభుత్వ ఆదాయం పెరిగినంత మాత్రాన ఆర్థిక సంస్కరణలు భేషుగ్గా ఉన్నాయంటే ఎవరిని వంచించడానికి అన్నది బిజెపి పాలకులు ఆలోచన చేయాలి. ఎన్‌డిఎ భాసగ్వామ్య పక్షాలైన టిడిపి, జనసేన, ఇతర పార్టీలు కడా దీనిని విశ్లేషించాలి. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా మోడీ ఉన్నారే తప్ప ఫలితాలను విశ్లేషించుకుని తప్పులను సరిదిద్దుకుందామన్న లక్ష్యాన్ని ప్రకటించడం లేదు. ప్రజల జీవన స్థితిగతులను పట్టించుకోవడం లేదు. ప్రధాని మోడీ కేవలం తాను అనుసరించిన ఆర్థిక విధానాలను ప్రజలు ఆమోదించారంటూ, చెప్పు కోవడం ఆత్మవంచన తప్ప మరోటి కాదు. కేవలం కాంగ్రెస్ ను, విపక్షాలను తిట్టిపోస్తూ రాజకీయం చేయడమే పాలన కాదు. పాలనలో కొత్త ఒరవడి సృష్టించాలి. ప్రజలకు మేలు జరిగేల సంస్కరణలు ఉండాలి. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలి.

ఆహారధాన్యాల ధరలు తగ్గాలి. ఎక్కడ తప్పిదం జరిగిందో పరిశీలన చేయాలి. ప్రజలకు గుజరాత్ మోడల్ అంటూ ప్రచారం చేసి, ప్రధాని పదవిని చేపట్టిన మోడీపై ప్రజలకు విశ్వాసం ఉంటే పరిస్థితులు ఇంత అధ్వాన్నంగా ఎందుకు ఉంటాయి. ప్రజల్లో నివురుగప్పిన అసంతృప్తిని గమనించి సర్దుకోకపోతే వాత తప్పదని మొన్నటి ఎన్నికల ఫలితాల ద్వారా ప్రజలు కొద్దిగా రుచి చూపారు. ఇటీవలి ఎన్నికల్లో ప్రధాని తన వ్యక్తిగత ప్రతిష్ఠను పణంగా పెట్టి ప్రచారం చేశారు. ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తిని తొలగించలేకపోతున్నామని గమనించాలి. సంస్కరణలంటే ప్రజల జీవన ప్రమాణాలు మారాలని గుర్తుంచుకోవాలి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ధరలను, నేటి మార్కెట్ ధరలను ఎందుకు బేరీజు వేసుకోవడం లేదో ప్రధాని మోడీ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఇంతకాలం కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్నా, గట్టిగా పోటీ పడలేకపోయినా ప్రజల ఆలోచనలు కాంగ్రెస్ వైపు మళ్లేలా చేసింది ప్రధాని మోడీ అని గుర్తించాలి. ఇకముందు కాంగ్రెస్ పార్టీ నుంచి గట్టి సవాలు ఎదురవుతుందని భావించాలి. దానికి కాంగ్రెస్ గొప్పతనం కాకుండా మోడీ అనుసరిస్తున్న పిడివాద సంస్కరణల ఫలితమని గుర్తించాలి. హర్యానాలో మళ్లీ అధికారం నిలబెట్టు కోవడం..బిజెపికి ప్రజలు వత్తాసు పలుకుతున్నారని అనుకోరాదు. కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తుందనడానికి కాశ్మీర్, హర్యానా ఫలితాలే ప్రత్యక్ష నిదర్శనం. తాము ప్రవచిస్తున్న సంస్కరణలు ఎక్కడ దారితప్పాయో గమనించాలి. పివి నరసింహారావు లాగా సంస్కరణలు ప్రజలకు ఎందుకు మేలు చేయలేకపోతున్నాయో పరిశీలన చేయాలి. ఇప్పటికైనా నోట్లరద్దు,జిఎస్టీ విపరిణామాలను విశ్లేషించుకోవాలి. విమర్శలను హెచ్చరికగా



తీసుకుని ముందుకు సాగితే తప్ప మనలేమని మిత్రద్వయం గుర్తించి ప్రజలకు మేలుచేసే సంస్కరణలను అమలు చేయాలి. అప్పుడే బిజెపి తన అస్తిత్వాన్ని నిలుపుకోగలదు. ఇకపోతే అధికారంలోకి వస్తే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మభ్య పెట్టిన మోడీ ఆ ఊసే ఎత్తడం లేదు. పదేళ్లు కావస్తోంది. స్వయం ఉపాధి పేరుతో నిరుద్యోగులను మభ్యపెడు తున్నారు. గత పదేళ్లలో.. కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా కార్మిక వ్యతిరేక విధానాలతో వేలాది పరిశ్రమలు మూతపడడానికి కారణం అయ్యారు.బిజెపి ప్రభుత్వ అనాలోచిత, ఏకపక్ష విధానాలు రోజురోజుకు ప్రమాదకరంగా మారుతున్నాయి. పెరుగుతున్న అధిక భారాలు, పన్నులు, నిరుద్యోగం, నూతన విద్యావిధానం, ప్రభుత్వ రంగసంస్థల ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, రాజ్యాంగ వ్యవస్థల్లో అనుచిత జోక్యం, రక్షణ రంగంలో ఉద్యోగాల కోతకు వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ కారణంగా కనీసం 6 కోట్ల మందికి ఉపాధి పోయిందని అంచనా. అన్ని సంస్థలను ప్రైవేటుకు అప్పగించే పనిలో మాత్రం వేగం పెంచారు. రైల్వేరంగాన్ని కార్పోరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పుతున్నారు. విశాఖ ఉక్కును నష్టాల పేరుతో విదేశీ కంపెనీలకు అమ్మివేసే ప్రయత్నం చేస్తున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక, దిగుబడిలేక ఎంతో మంది రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కరోనా వైరస్ కష్టకాలంలో ఉపాధి లేక వేలాదిమంది ఆకలితో అలమటించారు. ఆసుపత్రులకు డబ్బులు కట్టలేక ఆస్తులు అమ్ముకున్నారు. ఎందరో ప్రాణాలు కోల్పోయారు. అలాంటి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఆనాటి పరిస్థితులను చూసి చలించిన ఎందరో వారిని దగ్గరికి తీసి, వారి ఆకలిని తీర్చి వారిని వారి గమ్యస్థలాలకు చేర్చే ప్రయత్నం చేశాయి. కానీ ప్రభుత్వం మాత్రం వారిని గాలికొదిలేసింది. మహిళలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయి. కొన్ని ప్రాంతీయ పార్టీలు కూడా బిజెపి విధానాలను వ్యతిరేకించకుండా అనుకూల రాజకీయాలు చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం దేశ విదేశీ కార్పొరేట్లకు వివిధ రకాల రాయితీలు, కానుకలు సమర్పిస్తూ వారిని మరింత సంపన్నవంతం చేయడం దారుణం. భారత రిజర్వు బ్యాంకు గణాంకాల ప్రకారం సగటున ఏడాదికి రెండు లక్షల కోట్ల రూపాయల రుణాలు సంపన్నులకు రద్దయ్యా యన్నది గుర్తించాలి. కార్పొరేట్లు తీసుకున్న రూ.4.5 లక్షల కోట్ల బ్యాంకు రుణాల్లో కేవలం రూ. 1.61 లక్షల కోట్లు మాత్రమే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పేరుతో వసూలు చేశారు. అంటే బ్యాంకులు రూ.2.85 లక్షల కోట్లు కోల్పోయాయి. ఇలా బ్యాంకుల సొమ్ము కార్పొరేట్ల పాలు అవుతోంది. మోడీ ప్రభుత్వం వచ్చాక పరోక్ష పన్నులను, సెస్సులను పెంచి జనంపై భారాలు పెంచి, ప్రత్యక్ష పన్నుల్లో కార్పొరేట్లకు వివిధ రూపాల్లో రాయితీలు కల్పిస్తోంది. బడ్జెట్లో దాదాపు 8శాతం కార్పొరేట్ పన్ను రాయితీల ద్వారా వారికి లక్షల కోట్ల రూపాయల లబ్ది చేకూర్చింది. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి వాటిని కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. ఇలా అన్ని విధాలుగా సంపన్నులకు ప్రజల సంపదను దోచిపెడుతున్న సర్కారు సామాన్య రైతులు, సాధారణ ప్రజలపట్ల మాత్రం కర్కశంగా వ్యవహరిస్తోంది. కరువు కాటకాల వలన, వరదలు, తుపాను వలన నష్టపోయి లేదా పంటకు న్యాయమైన ధర దక్కక తీవ్రంగా నష్టపోయిన కారణంగా బ్యాంకులో తీసుకున్న రుణం తిరిగి తీర్చలేని రైతుల నుండి మాత్రం ఎటువంటి మినహాయింపు లేకుండా వసూలు చేయాలని బ్యాంకులను సర్కారు ఆదేశిస్తుంది. ఈ పదేళ్లలోనే పది లక్షల కోట్ల రూపాయలకు పైగా కార్పొరేట్లకు మాఫీ చేస్తే ఆర్థిక క్రమశిక్షణ ఏమయినట్లో మోడీ సర్కారే చెప్పాలి.

# మన పూజలో ఆరోగ్యసూత్రం

హైదరాబాద్,అక్టోబర్ 26 ప్రజావినికిడి :


పూజ అనేది కూడా ఒక యోగ ప్రక్రియ. మనసుతో చేసే వ్యాయామం. పూజ అంటే చాదస్తం కాదు .మన ఆరోగ్యం, మన జ్ఞానానికి సంబంధించిన విషయమని చెప్పాలి. యోగ ద్వారా మన ఆరోగ్యాన్ని మన కంట్రోల్‌లో ఉంచుకోవడం సాధ్యమని తేలింది. దానికి మరో రూపమే పూజా,ధ్యానంగా గర్తించాలి. గుడి అంటే మన స్వచ్ఛతకు చక్కటి ప్రదేశం. ధ్యానం అనేది మన మెదడుని మనమే ట్యూన్ చేసుకునే ప్రక్రియ. దీప ప్రజ్వలనం అనేది..... త్రాటకం అనే యోగ ప్రక్రియ. రోజూ ఓ మూడు నిమిషాలు నూనె దీపాన్ని తదేకంగా చూస్తే.... కంటి జబ్బులను అరికట్టవచ్చు అని పెద్దలు చెప్పిన మాట. ఏదైనా కష్టమైన మంత్రాన్ని ఓ 11 సార్లు జపిస్తే.. నాలిక మొద్దుబారదు. అది నాలికకు ఎక్సర్‌సైజ్. అందువల్ల ఎటువంటి కష్టమైన పదాలనైనా పలకగలిగే శక్తి వస్తుంది ..ధారణ శక్తి పెరుగుతుంది. భాష మీద పట్టు పెరిగితే...స్టేజ్ ఫియర్ కూడా పోతుంది. భూమిలో ఎక్కడయితే తరంగాలు కలుస్తాయో అక్కడ మూల విరాట్ ఉంటుంది. ప్రతిష్ఠించే ముందు రాగి రేకులను కాల్చి ఉంచుతారు. అవి ఈ తరంగాలకు ప్రేణగా పని చేస్తాయి. మనం గుడి చుట్టు ప్రదక్షిణలో తిరిగినపుడు ఆ తరంగాల శక్తి మన



దేహానికి వస్తుంది. గుడిలోనే దేవుడు వుంటాడా అనేది ఒక వాదన.. ఎక్కడైన వుంటాడు కాని ఈ దేవాలయ దర్శనం అందుకు పెట్టారు. పుణ్యక్షేత్రాలు ఈ సూత్రంపైనే మీద ఆధారపడి వుంటాయి. ఇవి మన శరీరం లోని షఠ్ చక్రాలను ప్రభావితం చేస్తాయి.

ఆడవారిని మగవారిని నగలు వేసుకుని గుడికి వెళ్ళమనేది మన సంపదను చూపించడానికి కాదు.. బంగారం వంటివి ఈ తరంగాలను బాగా గ్రహిస్తాయని. అదే విధంగా మంత్రోచ్ఛా రణలు అక్షర నియమంతో ఒక లయను కల్గి ఉత్తేజపరువస్తాయి. గర్భగుడి ద్వారం ఒక వైపుకు ఉండటం వల్ల ఆ శక్తిని మన శరీరం గ్రహిస్తుంది. అందుకే మరీ ఎదురుగా కాక ఒక వైపుకు ఉండమంటారు. విగ్రహాలు పంచ లోహాలతో ఉంటాయి.. వాటికి పాలు తేనె వంటి వాటితో అభిషేకించినపుడు కింద ఉన్న తరంగాల శక్తితో ఔషధ గుణాన్ని సంతరించుకుంటాయి. హారతి తీసుకునేటపుడు ఆ వెచ్చదనాన్ని మన కంటికి తగిలేలా చేయాలి.. దీనికి ఆయుర్వేద పరిభాషలో స్వేదకర్మ అని పేరు. ఊరికే గాల్లో హారతి తీసుకుంటే చాలదు. తీర్థంలో పచ్చ కర్పూరం.. తులసి.. లవంగాలు ఇలా ఎన్నో.. పంచామృతంతో అభిషేకం చేసినవి తీర్థంగా ఇస్తారు. తడిబట్టలకి ఆక్సిజన్ ని ఎక్కువగా తీసుకునే గుణం ఉంటుంది.. అందుకే మడిని పాటిస్తారు. ఇవన్నీ కూడా మన సైన్సును ఆధారం చేసుకుని ఆచరించేలా చేసినవని గుర్తించాలి. వీటిని ఆచరిస్తే ఆరోగ్యం మనలను వెన్నంటి ఉంటుంది.

# 2035 నాటికి మనకూ ఓ స్పేస్ స్టేషన్



హైదరాబాద్,అక్టోబర్ 26 ప్రజావినికిడి :

ఐఎస్‌ఎస్... ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్... దీంట్లో అమెరికా, రష్యా, ఐరోపా అంతరిక్ష సంస్థ, జపాన్, కెనడా అంతరిక్ష సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయి. ఇక, టియాంగాంగ్ పేరిట చైనాకు కూడా సొంత అంతరిక్ష కేంద్రం ఉంది. అంతరిక్ష రంగంలో ఎవరికీ సాధ్యం కాని కొన్ని ఘనతలు సాధించిన భారత్ కూడా స్పేస్ స్టేషన్ రేసులోకి దిగింది. 2035 నాటికి భారత్ కూడా సొంత స్పేస్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తుందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. ఇవాళ ఇస్రో, కేంద్ర బయోటెక్నాలజీ విభాగం మధ్య కీలక ఒప్పందం కుదిరింది. దేశంలో శాస్త్రీయ ఆవిష్కరణల రంగంలో నూతన శకానికి ఈ ఒప్పందం నాంది కానుంది. సొంత స్పేస్ స్టేషన్ భారతీయ అంతరిక్ష కేంద్రం (బీఏఎస్) ఏర్పాటు కూడా ఈ ఒప్పందంలో భాగంగా ఉంది. అంతేకాదు, బయోఈ3 (బయోటెక్నాలజీ ఫర్ ఎకానమీ, ఎన్విరాన్ మెంట్ అండ్ ఎంప్లాయ్ మెంట్) పాలసీ సాకారం చేయడం కూడా ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశాల్లో ఒకటి. సూక్ష్మ గురుత్వాకర్షణ శక్తి పరిశోధన, స్పేస్ బయోటెక్నాలజీ, స్పేస్ బయోమాన్యుఫ్యాక్చరింగ్, బయోఆస్ట్రోనాటిక్స్, స్పేస్ బయాలజీ రంగాల్లో ఇస్రో, బయోటెక్నాలజీ విభాగం మధ్య పరస్పర సహకారానికి ఈ ఒప్పందం దోహదపడుతుంది. కాగా, భారతీయ అంతరిక్ష కేంద్రం (బీఏఎస్)లో తొలి మాడ్యూల్ ను 2028 నాటికి పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం కూడా లభించింది. 2035 నాటికి పూర్తి స్థాయిలో బీఏఎస్ కార్యకలాపాలు కొనసాగిస్తుంది. ఇక 2040 నాటికి చంద్రుడిపై మానవ సహిత యాత్రకు భారత్ ప్రణాళికలు సిద్ధం చేసింది.

# పర్యావరణ హితం పట్టని పాలకులు

## పెరుగుతున్న పట్టణీకరణతో కాలుష్యం నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలం



న్యూఢిల్లీ, అక్టోబర్ 26 ప్రజావినికిడి :

పర్యావరణ పరిరక్షణ అన్నది కేవలం నినాదంగా మారింది. ఢిల్లీ విషయమే తీసుకుంటే వాతావరణ కాలుష్యం అరికట్టే చర్యలు కానరావడం లేదు. కోర్టులు మొత్తుకుంటున్నా పట్టింపు లేదు. కాలుష్యం కారణంగా తాను వాకింగ్‌కు కూడా వెళ్లలేక పోతున్నానని సుప్రీం చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ చేసిన వ్యాఖ్యలు గమనార్హం. ఎంతగాపరిస్థితి దిగజారిందో గుర్తించాలి.ఢిల్లీ కాలుష్యపరిస్థితిలో మార్పు కానరావడం లేదు. గాలి నాణ్యత పడిపోతున్నా పట్టించుకోవడం లేదు. పంట వ్యర్థాలను కాల్చకుండా కూడా అరికట్టడం లేదు. మానవాళికి చెట్లు చేసే మేలేమిటో తెలుసుకోవడానికి ఎవరూ గూగుల్‌ను ఆశ్రయించనవసరం లేదు. పర్యావరణవేత్తలు చెబితే తప్ప తెలియని వారెవరూ లేరు. చెట్ల ఉపయోగాల గురించి బడి చదువుల దగ్గరనుంచి గురువులు నూరిపోయడమే ఇందుకు కారణం. దురదృష్టమేమంటే అధికార పీఠాలపై ఉన్న నేతలు, ఉన్నతాధికార వర్గంలో పనిచేస్తున్నవారు ఏ బళ్లో చదువుకుని ఆ స్థాయికి ఎదిగారోగానీ... దేశంలో 'అభివృద్ధి' పేరు చెప్పి వృక్ష సంహారం జరగని రోజంటూ దేశంలో ఉండటం లేదు. చెట్లను కాపాడటానికి పర్యావరణ ఉద్యమకారులు చేయని పోరాటమంటూ లేదు. ప్రాణవాయువును అందిస్తున్న వృక్షజాలాన్ని ధ్వంసం చేయాలా అని ప్రశ్నిస్తున్నారు. విభిన్న జాతుల పక్షుల్ని వీక్షించడానికి, తమ కెమెరాల్లో బంధించడానికి విహంగ ప్రేమికులు నిత్యం ప్రకృతి ఒడిలోకి వస్తారు. ప్రశాంతంగా స్వచ్ఛమైన వాయువు పీల్చి పునీతులు కావడానికి నగర వాసుల్లో అత్యధికులు ఎన్నుకునే పార్కులు, చెట్టు ఉన్నచోటే. ఇది లోపించడం వల్ల ఇటీవల ఢిల్లీ కాలుష్యం పీల్చలేనంతగా తయారయ్యింది. చెట్లనుంచి వీచే గాలిని ఆస్వాదిస్తూ వందలమంది సైక్లింగ్, జాగింగ్ చేస్తుంటారు. పాలకుల తీరు కారణంగా, నగాల వ్యాప్తి కారణంగా ముంబైతో సహా మన మహానగరాలు కాంక్రీట్ జంగిల్స్‌గా మారుతున్నాయి. ఉపాధి దొరుకు తుందని పల్లెలు వీడి వస్తున్న వారితో పట్టణీకరణ పెరుగుతోంది. ప్లాస్టిక్ విపరీతంగగా వాడకం పెరరిగి అనేకం కాలుష్య కారకాలుగా తయారయ్యాయి. ప్రపంచంలో అత్యంత కాలుష్యభరిత నగరాలు 20 ఉంటే అందులో 15 మన నగరాలే. తీవ్ర ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న ప్రపంచంలోని 15 నగరాల్లో మన వాటా 11. ఈ నగరాల వాతావరణంలో, ఇక్కడి తాగునీటిలో మృత్యువు దాగుందని నిపుణులు చాన్నాళ్లుగా చెబుతున్నారు. నగర పౌరుల ఊపిరితిత్తుల్లోకి కొంచెం కొంచెంగా చొరబడుతున్న కాలుష్యం వారిని రోగగ్రస్తులుగా మారుస్తోంది. కేన్సర్, గుండె జబ్బులు వగైరాలకు కారణమవుతోంది. అనేకుల్లో అకాల వృద్ధాప్యాన్ని కలిగిస్తోంది. వారిని పనిపాటలకు దూరం చేస్తోంది. ఇదంతా మన పాలకులకు ఆందోళన కలిగించాలి. దీన్ని సరిచేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించడానికి పురిగొల్పాలి. కాలనీలో చెట్లు పెంచాలి. ఉన్న చెట్లను తొలగించకతప్పదను కుంటే ఆ చెట్లను మరొకచోట పాతడానికి ప్రయత్నించాలి. ప్రపంచ అధ్యయన సంస్థలు చెబుతున్న వాస్తవాలను అమలు చేయాలి. ఇల్లు కట్టుకుందా మనో, ఉన్న ఇంటిని విస్తరించుకుందామనో ఎవరైనా తమ ఆవరణలో చెట్లు కొట్టాలంటే అందుకు అనుమతులు తీసుకోవడం అవసరం. కానీ తమకు అలాంటి నిబంధనలు వర్తించవన్నట్టు అధికార యంత్రాంగాలు ప్రవర్తిస్తున్నాయి. పాలకులే ఇలా చట్టాల్ని ధిక్కరించే స్థితికి దిగజారడం కారణంగా దేశంలో పర్యావరణం దెబ్బతింటోంది. ఇప్పటికైనా పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి.




# దర్శకుడు సుజీత్ బర్త్‌డే...


## పవన్ ‘ఓజీ’ నుంచి స్పెషల్ వీడియో విడుదల

టాలీవుడ్ యువ దర్శకుడు సుజీత్ తన తొలి చిత్రం ‘రన్ రాజా రన్’తో మంచి హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. దాంతో రెండో చిత్రానికి ఏకంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌ను డైరెక్షన్ చేసే ఛాన్స్ కొట్టేశాడు. అలా ఈ ఇద్దరి కాంబోలో వచ్చిందే ‘సాహో’ సినిమా. కానీ, ఈ చిత్రం అనుకున్న స్థాయిలో ఆడలేదు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ సక్సెస్ కాకపోవడంతో సుజీత్‌కు అవకాశాలు రాలేదు. ఈ క్రమంలో సుజీత్ ఎలాగోలా పవన్ కల్యాణ్‌ను తన కథతో ఒప్పించాడు. అతడి దర్శకత్వంలో పవన్ నటిస్తోన్న తాజా చిత్రం ‘ఓజీ’ (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్). జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఏపీ ఎన్నికల కారణంగా మధ్యలో కొన్ని రోజులు షూటింగ్ నిలిచిపోయింది. చిత్ర యూనిట్ ఇటీవలే మళ్లీ షూటింగ్ ప్రారంభించింది. ప్రస్తుతం ఈ చిత్రం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే.ఇదిలా ఉంటే... నేడు దర్శకుడు సుజీత్ పుట్టినరోజు. ఈ సందర్భంగా అతనికి బర్త్‌డే విషెస్ తెలుపుతూ... ఓజీని నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్ మెంట్స్ మూవీ నుంచి స్పెషల్ వీడియోను పంచుకుంది. ఇక, ఈ సినిమాలో పవన్‌కు జోడీగా ప్రియాంక అరుళ్ మోహన్ నటిస్తుంది. ప్రతినాయకుడి పాత్రల్లో ప్రముఖ బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ నటిస్తున్నారు. ఒమీ భావు అనే గ్యాంగ్‌స్టర్ పాత్రలో ఆయన కనిపించనున్నారు. అలాగే ఇతర కీలక పాత్రల్లో శ్రియా రెడ్డి, అర్జున్ దాస్ నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఎస్ఎస్ థమన్ బాణీలు అందిస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల కాగా, పవర్‌స్టార్ అభిమానులను బాగా అలరించాయి. దీంతో సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి.

# మీకేంటీ బాధ

## బాడీ షేమింగ్‌పై మండిపడ్డ అలియాభట్

బాడీ షేమింగ్ ఫిల్మ్ ఇండస్ట్రీకి కొత్తేమీ కాదు. తరచూ ఎవరో ఒకరి మీద బాడీ షేమింగ్ కామెంట్స్ వస్తూనే ఉంటాయి. తాజాగా బాలీవుడ్ క్యూటీ ఆలియాభట్ ఈ సమస్యను ఎదుర్కొంటోంది. ఆమెకు కాస్మొటిక్ సర్జరీ ఫెయిల్ అయిందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ మధ్యన ఆమె నవ్వితే మూతి వంకర పోతుందని కొన్ని కామెంట్లు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. ఆమె మాట్లాడుతున్నప్పుడు కూడా ముఖం తేడాగా కనిపిస్తోందని కొంతమంది విమర్శలు చేస్తున్నారు. సోషల్ వీడియాలో తనను ట్రోల్ చేస్తున్న వారిపై ఆలియా మండిపడ్డారు. తన లుక్స్ గురించి కామెంట్ చేస్తున్న వారి కోసం ఆలియా ఓ పోస్ట్ పెట్టింది. “కాస్మెటిక్ కరెక్షన్ లేదా సర్జరీ చేయించుకునే ఎవరి గురించి మాట్లాడను, జడ్జ్ చేయను. మీ శరీరం, మీ ఇష్టం. కానీ దీనిపై నడుస్తున్న ట్రోలింగ్ హాస్యాస్పదంగా ఉంది. నేను చేయించుకున్న బొటాక్స్ ఫెయిల్ అయిందంటూ వీడియోలు వైరల్ అవుతున్నాయి. మీ అభిప్రాయం ప్రకారం, నేను వంకరగా నవ్వుతాను, మాట్లాడినప్పుడు వింతగా ఉంటాను. నా ముఖం ఒకవైపు పక్షవాతానికి గురైందని మాట్లాడుతున్నారు. ఎలాంటి ఆధారాల్లేకుండా ఇలాంటి వీడియోలు ఎలా చేస్తారు. ఇలాంటి కామెంట్స్ చేసేటప్పుడు దానికి వెనక ఏముంది. అసలేం జరిగింది అన్నది తెలుసుకోరా? ప్రతి వ్యక్తికి కొన్ని ఇష్టాలు, నిర్ణయాలు, సొంత ఛాయిస్‌లు ఉంటాయి. వాళ్లకు నచ్చినట్లు జీవితాన్ని సాగిస్తుంటారు. వాళ్ల వ్యక్తిగత జీవితంలోకి వెళ్లి భూతద్దం పెట్టి చూడటం 100 శాతం తప్పే. ఇతరుల వ్యక్తిగత జీవితాల గురించి మీకు ఎందుకు? అంటూ మండిపడింది. తాజాగా ఆమె నటించిన ‘జిగ్రా’ చిత్రం విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా అంతంత మాత్రంగా ప్రేక్షకాదరణ పొందింది.





# ఆ ఫొటోలు షూటింగ్‌లో భాగమే

## జయం రవితో పెళ్లి వార్తలపై హీరోయిన్ స్పందన

తమిళనాడులో జయం రవికి మంచి క్రేజ్ ఉంది. జయం రవి నుంచి సినిమా వస్తుందంటే మినిమమ్ గ్యారెంటీ ఉంటుందనే విధంగా ఆయన పేరు సంపాదించుకున్నారు. అయితే జయం రవి వైవాహిక జీవితం గురించి గత కొద్ది రోజులుగా అనేక రూమర్స్ వైరల్ అయ్యాయి. జయం రవి ఆర్తిని ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ జంటకు ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు. అయితే వీరిద్దరి మధ్య అభిప్రాయభేదాలు రావడంతో విడిపోవాలని చూస్తున్నారని,విడాకుల కోసం కోర్టును కూడా ఆశ్రయించినట్లు పుకార్లు వచ్చాయి. ఈ పుకార్లను నిజం చేస్తూ ఈ జంట విడాకులు తీసుకున్నారు. అధికారికంగా తాము విడిపోతున్నట్టు జయం రవి తెలిపారు. అయితే విడాకుల గురించి తనని సంప్రదించకుండానే ప్రకటించారని జయం రవి భార్య ఆర్తి ఆవేదన వ్యక్తం చేసింది. జయం రవి ఆర్తిని ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే భార్య నుంచి విడాకులు తీసుకుని పది రోజులు కూడా కాకుండానే జయం రవి మరో అమ్మాయితో క్లోజ్‌గా మూవ్ అవుతూ కనిపించారు. “పెళ్లాం పోర్న్ టార్చర్.. రోజుకు 3 సార్లు నావల్ల కాదంటూ కోర్టుకెళ్లిన భర్త.. చివరికి!” జయం రవి కేనిషా ఫ్రాన్సిస్ అనే సింగర్‌తో రిలేషన్‌లో ఉన్నట్టు వార్తలొస్తున్నాయి. వీరిద్దరు డేటింగ్ చేస్తున్నారని రూమర్స్ తెర మీదకు వస్తున్నాయి. సరిగ్గా ఇదే సమయంలో జయం రవి, హీరోయిన్ ప్రియాంక మోహన్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు పెళ్లి దుస్తుల్లో కనిపించారు. దీంతో జయం రవి , ప్రియాంక మోహన్ ఎంగేజ్‌మెంట్ చేసుకున్నట్టు ప్రచారం జరిగింది. విడాకులు తీసుకున్న అతను తప్ప పెళ్లి చేసుకోవడానికి వేరే వ్యక్తి దొరకలేదా? అంటూ నెటిజన్లు ప్రియాంక మోహన్‌పై మండిపడ్డారు. జయం రవితో పెళ్లి వార్తలపై ప్రియాంక మోహన్ స్పందించారు. జయం రవి, నేను ‘బ్రదర్’ అనే సినిమాలో నటిస్తున్నాము. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఈవెంట్ పెట్టి చిత్రబృందం మా ఇద్దరికి సంబంధించిన ఒక ఫొటో విడుదల చేశారు. అందులో మేమిద్దరం మెడలో పూల దండలు వేసుకుని ఉన్నాము. దీన్ని అందరు తప్పుగా అర్థం చేసుకున్నారని దీనిపై ప్రియాంక మోహన్ వివరణ ఇచ్చింది.

# ‘రీల్’ గెటప్ లో అబ్బవరం..

## క్రేజీ ప్రమోషన్స్

కిరణ్ అబ్బవరం.. ఈ యంగ్ హీరోకు టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తన నేచరల్ యాక్టింగ్ తో ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. రాజావారు రాణిగారు మూవీతో హీరోగా పరిచయమైన ఆయన.. ఎస్ ఆర్ కళ్యాణ మండపం, సమ్మతమే వంటి పలు చిత్రాలతో తెలుగు ఆడియన్స్ ను మెప్పించారు. మంచి హిట్స్ అందుకున్నారు. ఇప్పుడు ‘క’ సినిమాతో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. తన ఫస్ట్ పాన్ ఇండియా మూవీతో దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు కిరణ్ అబ్బవరం. 1970స్ బ్యాక్ డ్రాప్, ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణగిరి గ్రామం నేపథ్యంతో సాగే పీరియాడిక్ థ్రిల్లర్ గా రూపొందిన ఆ సినిమాతో అక్టోబర్ 31వ తేదీన థియేటర్లలోకి రానున్నారు. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ ద్వారా సినిమాపై ఓ రేంజ్ లో పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. కిరణ్ అబ్బవరం కచ్చితంగా హిట్ కొడతారని అంతా ఫిక్స్ అయిపోయారు. సినిమాలో వాసుదేవ్ రోల్ లో కిరణ్ అబ్బవరం కనిపించనున్నారని ఇప్పటికే మేకర్స్ పలుమార్లు తెలిపారు. పోస్ట్ మ్యాన్ గా కనిపించనున్నారని క్లారిటీ ఇచ్చారు. రీసెంట్ గా మేకర్స్ విడుదల చేసిన ట్రైలర్ తో అది క్లియర్ గా అర్థమైంది. అయితే మేకర్స్ నేడు ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేశారు. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న వేళ.. జెట్ స్పీడ్ లో ప్రమోట్ చేస్తున్న మూవీ టీమ్ హైదరాబాద్ లో విలేకర్లతో చిట్ చాట్ ఏర్పాటు చేసింది. ఆ కార్యక్రమానికి పోస్ట్ మ్యాన్ గెటప్ లో వచ్చి సందడి చేశారు కిరణ్ అబ్బవరం. పోస్ట్ మ్యాన్ యూనిఫామ్ లో సైకిల్ తొక్కుతూ ప్రెస్ మీట్ జరిగిన వేదిక వద్దకు వచ్చారు. అందుకు సంబంధించిన ఫోటోలు మేకర్స్ షేర్ చేయగా.. సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. ‘క’ మూవీకి కిరణ్ అబ్బవరం వేరే లెవెల్ లో క్రేజీగా ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారని చెబుతున్నారు. ఆయన ఖాతాలో మంచి హిట్ పడుతుందని అంటున్నారు. ఇక ‘క’ సినిమా విషయానికొస్తే.. సుజీత్, సందీప్ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ‘క’ తోనే టాలీవుడ్ లోకి డైరెక్టర్లుగా వారిద్దరూ ఎంట్రీ ఇస్తున్నారు. నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్లుగా యాక్ట్ చేస్తున్నారు. శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. మరి తొలి పాన్ ఇండియా మూవీతో కిరణ్ అబ్బవరం ఎలాంటి విజయాన్ని అందుకుంటారో వేచి చూడాలి.







# మహేష్ మేనల్లుడి మూవీ..

## దేవకీ నందన వాసుదేవ



సూపర్ స్టార్ కృష్ణ మనవడిగా, మహేష్ బాబు మేనల్లుడిగా ఇండస్ట్రీలోకి ఇప్పటికే యంగ్ హీరో అశోక్ గల్లా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. రెండేళ్ల క్రితం ‘హీరో’ మూవీతో అడుగుపెట్టిన ఆయన.. తన యాక్టింగ్ తో ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు. ఇప్పుడు తన రెండో చిత్రం దేవకీ నందన వాసుదేవతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. గుణ 369 సినిమాతో మంచి పేరు సంపాదించుకున్న డైరెక్టర్ అర్జున్ జంధ్యాల.. అశోక్ రెండో మూవీని తెరకెక్కిస్తున్నారు. దేవకీ నందన వాసుదేవలో అశోక్ గల్లా సరసన కొత్త హీరోయిన్ తెలుగమ్మాయి మానస వారణాసి నటిస్తున్నారు. 2020లో మిస్ ఇండియా కిరీటాన్ని దక్కించుకున్న ఆమె.. ఇప్పుడు హీరోయిన్ గా ఎంట్రీ ఇస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్, సాంగ్స్ లో అశోక్, మానస పెయిర్ బాగుందని ప్రశంసలు వచ్చాయి. అదే సమయంలో ఆధ్యాత్మిక ఇతివృత్తాలతో కూడిన ఈ యాక్షన్ ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ లో అశోక్.. విభిన్నమైన పాత్రలో నటించినట్లు.. ప్రమోషనల్ కంటెంట్ ద్వారా క్లారిటీ వచ్చింది.ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటున్న దేవకీ నందన వాసుదేవ మూవీ.. అక్టోబర్ లో రిలీజ్ కావాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల మేకర్స్ నవంబర్ 14వ తేదీకి వాయిదా వేశారు. ఇప్పుడు రిలీజ్ కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అదే సమయంలో దేవకీ నందన వాసుదేవ ప్రీరిలీజ్ బిజినెస్ ను కూడా స్టార్ట్ చేశారు. అందులో భాగంగా వరల్డ్ వైడ్ థియేట్రికల్ హక్కులను శంకర్ పిక్చర్స్ దక్కించుకున్నట్లు శనివారం ఉదయం అనౌన్స్ చేశారు.భారీ అండ్ ఫ్యాన్సీ ధరకు శంకర్ పిక్చర్స్.. హక్కులను సొంతం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో రిలీజ్ చేయనున్నారని తెలిపారు. అయితే మూవీ స్టార్ట్ అయిన నుంచి ప్రేక్షకుల్లో దేవకీ నందన వాసుదేవపై మంచి బజ్ ఉందనే చెప్పాలి. అందుకు ఒక కారణం హీరో అశోక్ గల్లా అయితే మరొక కారణం ప్రశాంత్ వర్మనే. దీంతో ఆడియన్స్ లో ఉన్న బజ్ ను దృష్టిలో పెట్టుకుని, కాన్సెప్ట్ నచ్చి.. శంకర్ పిక్చర్స్ పెద్ద ఎత్తున ఖర్చు పెట్టిందని ఇప్పుడు సోషల్ మీడియాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక సినిమా విషయానికొస్తే.. నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబికా ప్రొడక్షన్స్ బ్యానర్ పై సోమినేని బాలకృష్ణ (ఎన్ఆర్ఐ) నిర్మించారు. టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కథ అందించగా.. సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాశారు. భీమ్స్ సిసరోలియో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూర్చారు. సినిమాటోగ్రాఫర్లుగా ప్రసాద్ మూరెళ్ల, రసూల్ ఎల్లోర్ వ్యవహరించారు. మరి దేవకీ నందన వాసుదేవ చిత్రంతో అశోక్ గల్లా ఎలాంటి హిట్ అందుకుంటారో చూడాలి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613